శంషాబాద్‌లో హోర్డింగ్

బోర్డులు తొలగింపు

శంషాబాద్ రూరల్: శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారికి ఇరువైపులా ఏర్పాటుచేసిన హోర్డింగ్ బోర్డులను శుక్రవారం హైడ్రా అధికారులు తొలగించారు. శంషాబాద్ పట్టణంలోని జైత్రీ పెట్రోల్ బంక్ వద్ద ఉన్న హోర్డింగ్ బోర్డులను తొలగించారు. శంషాబాద్ మున్సిపాలిటీలో 140 హోర్డింగ్ బోర్డులు ఉన్నాయి. ఇందులో 10 ఎలాంటి అనుమతి లేకుండా ఏర్పాటు చేశారు. శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన హోర్డింగ్ బోర్డులను తొలగించాలని కోరుతూ పలువురు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన అధికారులు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని హోర్డింగ్ బోర్డులను తొలగించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మొదటగా అనుమతులేని 10 బోర్డులను తొలగిస్తామని అధికారులు తెలిపారు.

తీరనున్న మణికొండ దాహార్తి

అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని మంచినీటి రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

మణికొండ, ఫిబ్రవరి 7:మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్ వాసులు మంచినీటి సదుపాయం కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ఎట్టకేలకు మూడు సంవత్సరాల తరువాత 2.5 మిలియన్ లీటర్ల కెపాసిటీ గల మంచినీటి రిజర్వాయర్‌ను ప్రారంభించడం హర్షదాయకమని బీఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి రిజర్వాయర్‌ను సందర్శించి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వాస్తవానికి ప్రజలు పడుతున్న ఇబ్బందిని గమనించి అప్పటి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఇంటింటికి మంచి నీరు అందించే మిషన్ భగీరథ ఫేస్-2 కార్యక్రమాన్ని రూ. 587 కోట్లతో పలు మండలాలకు మంచినీరు అందించడం కోసం రిజర్వాయర్‌లను ప్రారంభించారన్నారు. అల్కాపూర్ షిప్‌లో కూడా పునాధిరాయి వేయడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్టుమీది నరేందర్, శ్రీకాంత్, అందె లక్ష్మణ్ రావు, ఉపేంద్రనాథ్‌రెడ్డి, మల్యాద్రినాయుడు, ఆరిఫ్, మల్లేష్, శ్రీకాంత్ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో అనేక సంక్షేమ పథకాలు

జూబ్లీహిల్స్, ఎర్రగడ్డ పరిధిలో సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

చెక్కుల పంపిణీలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

జూబ్లీహిల్స్/ఎర్రగడ్డ, , ఫిబ్రవరి 7: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని.. పేదరికం రూపు మాపేందుకు విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం యూసుఫ్‌గూడా డివిజన్ వెంకటగిరిలో ఎనిమిది మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ. 3.72 లక్షలు, 11 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ. 11,01,276 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్‌గూడా కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, షేక్ పేట్ మండలం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, బీఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ ముదిరాజ్,కార్యదర్శి నర్సింగ్‌దాస్, నాయకులు సురేందర్ యాదవ్, బసవరాజు, బాబి, అజర్, ఆజాం, ఫహీమ్, గణేష్, శరత్, రేణుక, అశోక్, ప్రసన్న, సాయి లక్ష్మి, రవి గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

షేక్ పేట్ లో..

షేక్‌పేట్ డివిజన్‌లోని జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో 99 మంది షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ. 99,11,484 విలువైన చెక్కులను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, వీఆర్వో నాగరాజు, బీఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్, నాయకులు ఎల్లేష్ లక్ష్మణ్, రాజ్‌కుమార్, అక్బర్, విక్టర్ రాజు, సరస్వతి, సునీత, పార్వతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ డివిజన్‌లో

ఎర్రగడ్డ డివిజన్‌కు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పంపిణీ చేశారు.
కార్యక్రమంలో అమీర్‌పేట మండల ఆర్ఐలు కిరణ్‌కుమార్, వంశీతేజ్, డివిజన్ అధ్యక్షుడు సంజీవ, పార్టీ నాయకులు షరీఫ్‌ఖురేషీ, జావిద్, దాసి శ్రీకాంత్, బాలకృష్ణ, తరుణ్, సయ్యద్‌రసూల్, రాంచందర్, కల్యాణి, శేఖర్, యాదమ్మ, సైదమ్మ, సుజాత, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

శంషాబాద్ మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా సయ్యద్‌గౌస్‌పాషా

శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గౌస్‌పాషకు నియామక పత్రాన్ని అందజేస్తున్న మాజీ మంత్రి సబితారెడ్డి, తదితరులు

శంషాబాద్ రూరల్: శంషాబాద్ మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా సయ్యద్‌గౌస్‌పాషాను నియమిస్తు శుక్రవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి నియామకపత్రం ఆమె నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపిస్తారని వివరించారు. పార్టీ నాయకులు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించాలని సూచించారు. పార్టీని ముందుకు తీసుకుపోవడం కోసం కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలదని విమర్శించారు. రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌కు వారి ఊసురు తగులుతుందన్నారు. నూతనంగా ఎన్నికైన సయ్యద్‌గౌస్‌పాషా మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల కో-ఆప్షన్ సభ్యుడిగా నియమించిన బీఆర్ఎస్ పార్టీ మరోసారి అవకాశం ఇచ్చి మండల ప్రధాన కార్యదర్శిగా నియమించిన పార్టీ నాయకులు మాజీ మంత్రి సబితారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మోహన్‌రావు, బుర్కుంట సతీష్,శ్రీనివాస్, సత్యనారాయణగౌడ్‌లతో పాటు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు.

'కుష్టు'ను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలి

హైదర్ గూడ లోని ప్రభుత్వ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్రీ స్తుతి

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి7: కుష్టు వ్యాధిపై అవగాహన పెంచుకుంటే వీలైనంత వరకు ప్రాథమిక దశలో నిర్మూలించే అవకాశం ఉంటుందని ముత్యాల బాగ్‌బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీ స్తుతి తెలిపారు. శుక్రవారం హైదర్‌గూడలోని ప్రభుత్వ స్కూల్స్‌లో ఎస్ఎల్ఎసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియా లేప్రే తో వస్తుందని, ఈ వ్యాధి సోకిన వ్యక్తికి ప్రాథమిక దశలో చర్మంపై రాగి రంగు మచ్చలు కనిపించడంతోపాటు ఆ స్థానంలో స్పర్శ ఉండదని తెలిపారు. వ్యాధిగ్రస్తులు సకాలంలో మెరుగైన వైద్యం తీసుకుంటే వ్యాధి తొందరగా నయం అవుతుందన్నారు. విద్యార్థులు ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకుని వ్యక్తిగత శుభ్రత పాటిస్తే ఎలాంటి రోగాలు దరిచేరవని సూచించారు. అనంతరం కుష్టు వ్యాధి నివారణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ జ్యోతి, ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సికింద్రాబాద్: బౌద్ధనగర్ డివిజన్ పరిధిలో ప్రజల తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నమని కార్పొరేటర్ శైలజ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని వారాసిగూడలో సీసీ రోడ్ నిర్మాణ పనులను ఆమె అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్లో నెలకొన్న సమస్యలను అధికారులు కలిసి పరిష్కరిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

బ్లాక్ ఫిలిం తొలగింపు కోసం స్పెషల్ డ్రైవ్

బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కువద్ద కారు అద్దాలకు బ్లాక్ ఫిలిం తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

బంజారాహిల్స్,ఫిబ్రవరి 7: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం వేసేవారిని గుర్తించడంతో పాటు అనధికార సైరన్లను తొలగించేందుకు ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం వెస్ట్‌జోన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కువద్ద ట్రాఫిక్ అదనపు కమిషనర్ విశ్వప్రసాద్, ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిబంధనలకు విరుద్ధంగా కార్ల అద్దాలకు బ్లాక్ స్టిక్కర్లు వేసిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు వాటిని తొలగించారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట ట్రాఫిక్ పీఎస్‌ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని డీసీపీ రాహుల్ హెగ్డే తెలిపారు. నెలరోజుల పాటు స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని, స్వచ్ఛందంగా కార్ల యజమానులు బ్లాక్ స్టిక్కర్లను తొలగించుకోవాలని సూచించారు. దీంతో పాటు కొంత మంది తమ కార్లకు అనధికారికంగా సైరన్లను వినియోగిస్తున్నారని, అలాంటి వాటిని కూడా తొలగిస్తున్నామని ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్ తెలిపారు.

పరస్పరం కలిసి పనిచేద్దాం

సమావేశంలో మాట్లాడుతున్నప్రొ. డా. జార్జ్‌ప్లవర్స్ తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ , ఫిబ్రవరి: రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని ఉపకులపతి డా. అల్ధాస్ జానయ్య అన్నారు.శుక్రవారం అమెరికాలోని ఆబర్న్ విశ్వవిద్యాలయానికి చెందిన ఉన్నత స్థాయి బృందం, వర్సిటీలో ఇటీవల నియమితులైన పూర్తిస్థాయి విశ్వవిద్యాలయ అధికారులతో పీజేటీఏయూ పరిపాలన భవనంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ సంస్థలతో విస్తృతంగా ఒప్పందాలు కుదుర్చుకోవడం అభినందనీయమన్నారు. వర్సిటీలోని బోధన , పరిశోధన, విస్తరణ, తదితర రంగాల్లో పరస్పరం కలిసి పనిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అమెరికాలో అలబామ రాష్ట్రానికి చెందిన ఆబర్న్ విశ్వవిద్యాలయం ప్రతినిధి బ్రందం గ్రాడ్యుయేట్ స్కూల్ డీన్ , మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొ. డా. జార్జ్‌ప్లవర్స్ ఆధ్వర్యంలో సమావేశమై పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. విశ్వవిద్యాల విద్యార్థులు తొలిసారి గా, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఆబర్న్ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్నారని గుర్తుచేశారు. వచ్చే ఏడాది నుంచి అబర్న్, ఇతర సంస్థలకు విద్యార్థులను పంపించేందుకు ప్రతిపాదనలు రాష్ట్రప్రభుత్వానికి పంపనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. జి. విద్యాసాగర్, డీఆర్ ఎం. బలరాం, విస్తరణ సంచాలకుల డా. ఎం . యాకాద్రి, కె. ఈశ్వ రి, వి. రాములు, సీనియర్ ప్రొ. డా.జెల్లా సత్యణారాయణ, ఆబర్న్ విశ్వవిద్యాలం డైరెక్టర్ సినా స్టివార్ట్, తదితరులు పాల్గొన్నారు.

కంత్రీ కి'లేడీ'లు

మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు

దృష్టి మళ్ళించి 20 చీరలు చోరీ - రూ.2.50 లక్షలు విలువైన చీరలు అపహరణ

వెంగళరావునగర్, ఫిబ్రవరి 7:శుభకార్యానికి కావాల్సిన చీరలు చూపించమంటూ ఓ వస్త్ర దుకాణ నిర్వాహకురాలి దృష్టి మళ్ళించి చీరలు అపహరించుకెళ్లారు కంత్రీ కి "లేడీ"లు. ఐదుగురు మహిళలతో పాటు ఇద్దరు వ్యక్తులు వచ్చి చోరీకి పాల్పడ్డారు. రూ.2.50 లక్షల విలువైన 20 చీరలను కాజేసి ఉడాయించారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం..మధురానగర్‌లో మహాలక్ష్మి సిల్క్ శారీస్ వస్త్ర దుకాణాన్ని కె.నవ్య నిర్వహిస్తున్నారు. బుధవారం ఈ షాపునకు ఐదుగురు మహిళలతో పాటు.. ఇద్దరు వ్యక్తులు వచ్చారు. శుభకార్యానికి ఖరీదైన చీరలను చూపించాలని కోరారు. షాపులోని నాణ్యమైన విలువైన చీరల్ని ఆ మహిళల ముందుంచారు. కొంత సేపటి తర్వాత ఈ చీరలు నచ్చలేదని చెప్పి వెళ్లిపోయారు. తర్వాత ర్యాకుల్లో చీరల్ని పెట్టేటప్పుడు చూసుకోగా ఖరీదైన 20 చీరలు చోరీకి గురైనట్లు గ్రహించారు.
వీటి విలువ రూ.2.50 లక్షలు ఉండటంతో దుకాణ యజమానురాలి ఆందోళనకు గురై వెంటనే చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆ దొంగల కోసం వెతికినా కనిపించకపోవడంతో గురువారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

శంషాబాద్‌లో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, తదితరులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 7 : కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ శుక్రవారం శంషాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్ మున్సిపాలిటీలో 91 మంది, మండలంలో 65 మందికి చెక్కులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్ దత్,మాజీ జడ్పీటీసీ తన్విరాజు, మాజీ సర్పంచ్‌లు దండుఇస్తారి, రాంగోపాల్, రాజ్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు నాయకులు చంద్రారెడ్డి, నీరటి రాజుముదిరాజ్, వెంకటేశ్‌గౌడ్,మోహన్‌నాయక్ వివిధ శాఖల అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

నష్టపోయింది మేం.. రమేశ్‌రెడ్డి కాదు

ఫైనాన్సియర్స సదానంద్

ఖైరతాబాద్, ఫిబ్రవరి 7: సినీ నిర్మాత శింగనమల రమేశ్ బాబు తమ పెట్టుబడితో సినిమాలు తీసి.... తీరా డబ్బులు వాపసు అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఫైనాన్సియర్ వైజయంతి రెడ్డి భర్త సదానంద్ ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొమురంపులి, ఖలేజా చిత్రాలకు నిర్మాత రమేశ్ బాబు తమతో పెట్టుబడి పెట్టించాడని తెలిపారు.
సినిమాకు పెట్టిన పెట్టుబడి తిరిగి రాలేదని, ఆది డైరెక్టర్లు, నటుల వల్ల నష్టం జరిగిందని అసత్యపు ప్రచారాలకు తెరలేపాడన్నారు. పెట్టుబడి పెట్టిన తమ లాంటి ఫైనాన్సియర్లు డబ్బులు వాపసు ఇవ్వమని అడిగితే నాడు ఇద్దరు ఫ్యాక్షనిస్టులతో తమను బెదిరించాడన్నారు. దీంతో అప్పట్లో సీసీఎస్‌లో కేసు పెట్టామని, దానిని సీఐడీకి బదిలీ చేశారన్నారు. ఆ కేసును గత నెల 31న నాంపల్లి క్రిమినల్ కోర్టు కొట్టివేసిందని, దీంతో మీడియా సమావేశం ఏర్పాటు చేసి తాను ఏం తప్పు చేయలేదన్నట్లుగా రమేశ్ బాబు మాట్లాడారని, ఇప్పటి వరకు సుమారు రూ.300 కోట్ల మేరకు ఫైనాన్సియర్లు నష్టపోయారని, అతను ఎవరెవరినీ మోసం చేశాడో అన్ని వివరాలు తమ వద్ద ఉన్నాయన్నారు. త్వరలోనే సీఐడీతో కలిసి హైకోర్టులో అపీలు చేస్తామన్నారు.

బంజారాహిల్స్‌లో దారి దోపిడీ

బంజారాహిల్స్: రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తులను అటకాయించి డబ్బులు దోచుకున్న వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు దారి దోపిడీ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. బిహార్‌లోని దర్భంగా జిల్లాకు చెందిన సంజయ్ దాస్ అనే యువకుడు బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 13 లోని శ్రీరాంనగర్‌లో నివాసం ఉంటున్నాడు. గురువారం రాత్రి మందులు కొనుక్కునేందుకు బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లోని గౌరీశంకర్ కాలనీకి తన స్నేహితుడు అజయ్ సదాతో కలిసి నడుచుకుంటూ వెళ్తుండగా సాయిబాబా ఆలయం పక్క లైన్ లోకి రాగానే గుర్తుతెలియని వ్యక్తి యాక్టివా బైక్ మీద వచ్చి వారి దారిని అటకాయించి తనకు డబ్బులు కావాలని లేకుంటే చంపేస్తానం టూ బెదిరించాడు. తమ వద్ద డబ్బులు లేవని చెప్పినా వినిపించుకోకుండా జేబుల్లో చేయి పెట్టి నగదు లాక్కున్నాడు. అడ్డుకునేందుకు యత్నించగా సంజయ్ దాస్ మొహం మీద గట్టిగా కొట్టి అక్కడ నుంచి పారిపోయాడు. ఈ మేరకు బాధితుడు సంజ య్ దాస్ గురువారం రాత్రి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బీఎన్ఎస్ 309 (6) సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బయటకు వెళ్లి వచ్చేసరికి చోరీ

బంజారాహిల్స్ :పని మీద బయటకు వెళ్లి ఇంటికి తిరిగొచ్చేసరికి చోరీ జరిగిన ఘటన ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఫిలింనగర్ బసవతారక నగర్ బస్తీలో నివాసం ఉంటున్న హుస్సే న్ సాబ్ అనే వ్యక్తి పని మీద బయటకు వెళ్లి తిరిగొచ్చేసరికి ఇంటి తాళా లు పగలగొట్టి ఉండడం తో ఆందోళనకు గురైన హుస్సేన్ లోనికి వెళ్లి చూడగా బీరువాలో ఉండాల్సిన రెండు తులాల బంగారం. రూ 15 వేల నగదు కనిపించలేదు. గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి చోరీ చేసినట్లు బాధితుడు గుర్తించి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేర కు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గంజాయి స్వాధీనం

బండ్లగూడ,ఫిబ్రవరి 7: కారులో గంజాయిని తరలిస్తున మూఠా సభ్యులను అత్తాపూర్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు.ఇన్‌స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..సులేమాన్‌నగర్‌కు చెందిన మహ్మద్ రేహాన్,మిర్ అరాఫత్ అలీ,మహ్మద్ సమీరుద్దీన్,ఆసిఫ్‌నగర్‌కు చెందిన అద్దుల రవికుమార్‌లు అత్తాపూర్ ఫారెస్ట్ కార్యాలయం వద్ద ఓ కారులో గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారంతో కారులో తరలిస్తున్న 2.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందుతులను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

కార్యమేదైనా..అనుమతులు తప్పనిసరి

పరిమితికి మించి నిర్వహిస్తే జరిమానా విధిస్తాం -ఫంక్షన్‌హాళ్లు,కన్వెన్షన్ నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఏసీపీ రమణగౌడ్

ఫంక్షన్‌హాళ్ల నిర్వాహకులతో సమావేశమైన ఏసీపీ రమణాగౌడ్

మణికొండ, ఫిబ్రవరి 7 : శుభకార్యాలయాలు, పెళ్లిళ్లు, ఇతర ఎలాంటి కార్యక్రమైనా లౌడ్‌స్పీకర్లకు తప్పనిసరిగా అనుమతులు పొందాల్సిందే లేదంటే కేసు నమోదు చేస్తామని నార్సింగి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎంవీ రమణగౌడ్ అన్నారు. నార్సింగి పరిసర ప్రాంతాలల్లోని ఫంక్షన్‌హాళ్లు, కన్వెన్షన్ సెంటర్ నిర్వాహకులతో శుక్రవారం ఆయన కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమణగౌడ్ మాట్లాడుతూ శుభకార్యాలయాలు, ఇతర కార్యక్రమాల నిర్వాహణ కోసం వినియోగించే లౌడ్‌స్పీకర్ల కోసం కచ్చితంగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని, అదేవిధంగా లిక్కర్ కోసం ఎక్సైజ్‌శాఖ అనుమతులు పొందాలని సూచించారు. ఫంక్షన్‌హాళ్లలో లౌడ్ స్పీకర్లు పెట్టాలంటూ ఇకపై పోలీసులు అనుమతులు తప్పనిసరి అన్నారు.ఓ కార్యక్రమానికి ఆహ్వానించిన వారికి సంబంధించిన కార్ల పార్కింగులకు సైతం ఫంక్షన్‌హాళ్ల నిర్వాహకులే బాధ్యత వహించాలన్నారు. పరిమితికి మించి వచ్చి రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలను నిలిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా 200 మీటర్ల వరకు ఉన్న స్కూళ్లు, ఇతర ప్రార్థన మందిరాలు, ఆసుపత్రుల చుట్టూ ఎలాంటి ఫిర్యాదు వచ్చినా చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

10 న నేషనల్ డీ వార్మింగ్ డే

ఎన్‌డీడీ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న మెడికల్ ఆఫీసర్‌లు డాక్టర్ అశ్రిత, డాక్టర్ రాజేశ్వరి.

జూబ్లీహిల్స్,ఫిబ్రవరి 7 : బాల్యదశలో రక్తహీనత నివారణకు 1 నుంచి 19 ఏండ్ల పిల్లలకు, విద్యార్థులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయనున్నట్లు శ్రీరాంనగర్ ఎస్‌పీహెచ్ఓ డాక్టర్ బి. విజయనిర్మల తెలిపారు. నేషనల్ డీ వార్మింగ్ డేను పురస్కరించుకుని జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు,అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈనెల 10 న ఎన్‌డీడీ క్యాంప్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం శ్రీరాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లకు శ్రీరాంగనగర్ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశ్రిత, ఆర్‌బీఎస్‌కె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎస్‌పీహెచ్ఓ మాట్లాడుతూ.. 1 నుంచి 19 ఏండ్ల పిల్లలకు, విద్యార్థులకు మోతాదు చొప్పున ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. ఫిబ్రవరి 10 న నిర్వహించే ఎన్‌డీడీ కార్యక్రమంలో అనారోగ్యంతో ఉన్న పిల్లలకు, పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థులకు ఈనెల మాత్రలు వేయాలని సూచించారు.

ఆకట్టుకున్న ప్రదర్శన :ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల సృజనాత్మకతను వెలితీసి అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్లో ఏర్పాటుచేసిన అన్వేషణ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకున్నది. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఎజీఎం బలరాం ప్రారంభించారు. విద్యార్థులు ప్రత్యేకంగా రూపొందించిన 45 ప్రాజెక్టులు ఆలోజింపజేశాయి. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇన్‌చార్జి అశోక్, కో ఆర్డినేటర్ మల్లేష్, ఏరియా మేనేజర్ శ్రీదేవి, మౌనికలతో పాటు అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. -ఖైరతాబాద్, ఫిబ్రవరి 7 :

వ్యక్తి అదృశ్యం

షేక్ షబ్బీర్ ఆలీ(ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 7: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి కనిపించకుండపోయిన